నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్: విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాను విద్యుత్ మరమ్మతు పనుల నిమిత్తం గురువారం ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఎల్ఐసీ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి 12 : 30 గంటల వరకు, 11కేవీ ఏకలవ్యనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1 గంట నుంచి 2 గంటల వరకు, 11కేవీ అక్బర్‌బాగ్ ఫీడర్ పరిధిలో మధ్యా హ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4: 30 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోవిద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కాప్రా: సైనిక్‌పురి సబ్‌స్టేషన్ 11కేవీ రుక్మిణిపురి ఫీడర్, 11కేవీ కుషాయిగూడ ఫీడర్ పరిధిలో విద్యుత్‌లైన్లలో మరమ్మతులు, కారణంగా ఉదయం 11 నుంచి మ ధ్యాహ్నం 12.30గంటలవరకు శ్రీనివాసనగర్, అరుల్‌కాలనీ, లక్ష్మీపురం, బృందావన్ కాలనీల్లో విద్యు త్ సరఫరా ఉండదని ఏఈ నరేందర్ తెలిపారు. 11కేవీ శ్రీరాంనగర్ ఫీడర్ పరిధిలో మద్యాహ్నం 12.30 నుంచి 2 గంటలవరకు శ్రీనివాసనగర్, గాంధీనగర్, శ్రీరాంనగర్, ఆదిత్యనగర్‌లో విద్యుత్ ఉండదన్నారు.

చర్లపల్లి: చర్లపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ జేఎన్ఎన్ యూఆర్ం ఫీడర్ పరిధిలో ని ఈసీనగర్, మింట్ కాలనీ, మహాలక్ష్మినగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

నేడు సత్యనారాయణ స్వామి వ్రతాలు

సైదాబాద్, మే 22 : ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైశాఖమాస పుణ్యతిథి పౌర్ణమిని పుర్కరించుకొని గురువారం ఉదయం సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ చైర్మన్ వైఎస్ ఆర్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు రావల్సిందిగా ఆయన కోరారు.

పనుల్లో వేగం పెంచండి

- చెరువు సుందరీకరణ పనులు పూర్తి చేయాలి
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మంత్రాల చెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, మే22: చెరువు సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సూచించారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మంత్రాల చెరువు, వరద నీటి కాల్వలు, మ్యాన్‌హోల్స్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువులోకి మురుగు నీరు పోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెరువు సుందరీకరణ పనులు ఎందుకు జాప్యం జరుగుతున్నాయని అడిగారు. వర్షాకాలం సమీపిస్తున్న పనులు పెండింగ్‌లో ఉంటే ఎలా అన్నారు. త్వరగా పనులు పూర్తి చేయించి వినియోగం లోకి తీసుకు రావాలన్నారు. ముంపు కాలనీల్లో సమస్యలు లేకుండా చూడాలన్నారు. మ్యాన్ హోల్స్‌లలో చెత్త చెదారం ఉంటే తొలగించాలన్నారు. చెరువులోకి వర్షం నీళ్లు మాత్రమే పోయో విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేవించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, డీఈ వెంకటన్న, కార్పొరేటర్ అర్కల భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, దీప్‌లాల్ చౌహాన్, లక్ష్మణ్, మహిళా అధ్యక్షురాలు సునీతా బాల్‌రాజ్, బాల్ రాజ్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హరిపురి కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఆదర్శ కాలనీలే లక్ష్యం..

ఆర్కేపురం : హరిపురి, జనప్రియ గార్డెన్, సరోజినీనగర్ కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ, రోడ్లు, వరద నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అధికారులకు సూచించారు. రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి హరిపురి, జనప్రియ గార్డెన్, సరోజినీనగర్ కాలనీల్లో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ, రోడ్లు, వరదనీటి సమస్యను మంగళవారం ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులు, కాలనీ వాసులతో కలిసి పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యేకు పలు సమస్యలను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హరిపురి కాలనీ ప్రధాన సమస్య అయినటువంటి వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు పైల్‌లైన్ సామర్థ్యం పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ముందస్తుగా డ్రైనేజీలో ఎప్పటికప్పుడు పూడికతీతను చేపట్టాలని ఆదేశించారు. అదే విధంగా హరిపురి కాలనీ రోడ్డు నెం.1లో కలుషిత నీటి సమస్య ఉత్పన్నమవుతుందని నూతన పైప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈస్ట్‌యాదవ్‌నగర్ కాలనీలో వరదనీటి సమస్యకు శాశ్వత విముక్తి కలిగించి ప్రజల ఇబ్బందులను తొలగిస్తామని చెప్పారు. కాలనీల సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జీహెచ్ఎంసీ ఏఈ ఈశ్వర్, వాటర్ వార్క్స్ ఏఈ రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్, నియోజకవర్గ మహిళా వర్కింగ్ అధ్యక్షురాలు పటేల్ సునీతారెడ్డి, డివిజన్ అధ్యక్షురాలు లిక్కి ఊర్మిలా రెడ్డి, గొడుగు శ్రీనివాస్, న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, సాజీద్, రామ్‌నర్సింహగౌడ్, సిద్ధగోని వెంకటేశ్‌గౌడ్, కంచర్ల శేఖర్, రమేశ్‌కుర్మ, మహేందర్‌రెడ్డి, శంకర్‌నాయక్ ఉన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

ఉప్పల్, మే 22 : గోవాలో ఆర్గనైజర్ సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన గోవా మెగా ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ చాంఫియన్‌షిఫ్-2024 టోర్నమెంట్‌లో హబ్సిగూడ విద్యార్థులు ప్రతిభను చాటారు. హబ్సిగూడకు చెందిన కేడీఆర్ బ్లిట్స్ టైక్వాండో అకాడమి విద్యార్థులు కట్టస్, కొమ్ముతే విభాగంలో 5 బంగారు పతకాలు, 3 సిల్వర్ మెడల్స్‌ను సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరాటే లెజెండ్, సినీహీరో సుమన్ హాజరై బహుమతులు అందజేశారు. సీనియర్ మాస్టర్ కెడీఆర్ బ్లిట్స్ టైక్వాండో అకాడమి పౌండర్ దయాకర్, సురేష్, మాస్టర్ వేణు, మాస్టర్ రాజు శిక్షణలో విద్యార్థులు పతకాలు సాధించడంపై అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆగమయ్యకాలనీలో ముంపు సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, మే 22: అధికారులు సమన్వయంతో పని చేస్తూ వర్షా కాలంలో తలెత్తే సమస్యలను పరిష్కరించాలని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతమైన ఆగమయ్య కాలనీలో బుధవారం పర్యటించి ఇటీవల కురిసిన వర్షాల వలన తలెత్తిన వరద ముంపు సమస్యను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ జాతీయ రహదారికి దిగువన ఉన్న ఆగమయ్యకాలనీ, గణేశ్‌నగర్‌లో చిన్న పాటి వర్షాలకే ముంపు సమస్య ఏర్పడుతుందన్నారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. ఆంజనేయులు, యాదయ్య, సతీశ్‌కుమార్ రెడ్డి, వెంకటాచారి, చంద్రశేఖర్, గోవర్ధన్, వెంకటయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేస్తా

కాలనీవాసులతో చర్చిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, మే 22 : డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేసేలా చర్యలు చేపడుతామని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్‌లోని మైత్రి విహార్, ఇన్‌ఫర్మేషన్ కాలనీ, తిరుమల కాలనీ, అరుణోదయ కాలనీల్లో కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి స్థానికులతో కలిసి పర్యటించారు. ఆయన మాట్లాడుతూ పలు కాలనీల్లో టెండర్ల ద్వారా పూర్తైన సీసీ రోడ్ల నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని సంబంధిత అధికారులతో చర్చించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపడుతామన్నారు. అరుణోదయ కాలనీల్లో తరచుగా లోప్రెషర్ తాగునీటి సమస్య పరిష్కారానికి జలమండలి అధికారులతో ఫోన్‌లో చర్చించానని సత్వరమే లోప్రెషర్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతారని తెలిపారు. ఆయన వెంట ఆయా కాలనీ సంక్షేమ సంఘం, కాలనీవాసులు పాల్గొన్నారు.

చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు

కాచిగూడ, మే 22 : చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని కాచిగూడ ఏసీపీ రఘు హెచ్చరించారు. పీఎస్ పరిధిలోని పాన్‌షాపు యాజమానులతో బుధవారం సమావేశం నిర్వహించారు. నిషేధిత గు ట్కాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామ

చెన్నకేశవస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

పూజల్లో పాల్గొన్న లలిత లక్ష్మణ్ ముదిరాజ్ దంపతులు

కందుకూరు, మే 22 : మండల పరిధిలోని ముచ్చర్ల అనుబంధ గ్రామం ఊట్లపల్లిలో దేవునిగుట్టపై గల లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. నిర్వాహకులు మాజీ సర్పంచ్ తేరేటి లలిత లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో బుధవారం చండీ ఉపాసకులు పండితులు రేవల్లె రాజుశర్మ సమక్షంలో మహాగణపతి పూజ, పుణ్యహవచనం, పంచగవ్యహవచనము. అఖండ దీపారాధన ధ్వజారోహనం, మండపపూజలు, అంకురార్పణం, అగ్నిప్రతిష్ఠ, హోమం, యజ్ఞాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం అభిషేకాలు, పూజలు, సుదర్శన హోమం, ఆంజనేయ హోమం, మధ్యా హ్నం, దేవుని గుట్టపైన పరమ పవిత్రమైన, లక్ష్మీ చెన్నకేశవస్వామి కల్యాణం నిర్వహిస్తామని నిర్వాహకులు లక్ష్మణ్ ముదిరాజ్ తెలిపారు. కల్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

మజ్జిగ పంపిణీ

ఆర్కేపురం, మే 22 : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు సరూర్‌నగర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బంగారు సందీప్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాటసారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ బాటసారుల దాహార్తినీ తీర్చడానికి చలివేంద్రాలు చాలా ఉపయోగపడుతాయని, వారిని దృష్టిలో ఉంచుకొని ఈ కేంద్రం వద్ద తాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి పి.వి.ఎస్, ప్రసాద్, కోశాధికారి సాయికిరణ్, మధుసూదన్‌రెడ్డి, కిరణ్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ఫణిగిరి లక్ష్మీ నర్సింహస్వామి జయంతి

లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో స్వామి వారి జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

ఎల్బీనగర్ , మే 21 :కొసగుండ్ల లక్ష్మీ నర్సింహస్వామి జయంతి సందర్భంగా స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయంలో భక్తుల హడావిడితో నిండిపోయింది. భక్తులకు ఎ లాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. ఆలయ పూజారుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. జయంతి వేడుకలకు సుమారు 5 వేల మంది భక్తులు హాజరైనట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు.

నేడు కల్యాణం..

ఫణిగిరి కొసగుండ్ల లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయంలో స్వామి వారి కల్యాణం గురువారం జరుగనుంది. కల్యాణ వేడుకల కోసం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. కన్యదాతగా కొసగుండ్ల లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయ అభివృద్ధికి పడుతున్న కర్నాటి పద్మావతి, శ్రీనివాస్ దంపతులు వ్యవహరించనున్నారు. ఆలయంలో సుమారు మూడున్నర వేల మందికి అన్న ప్రసాదాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అన్న ప్రసాదాన్ని కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్, పీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ వజీర్‌ప్రకాశ్ అందజేస్తున్నారని ఆలయ కమిటీ చైర్మన్ కుందూరు కృష్ణారెడ్డి తెలిపారు. స్వామి వారి కల్యాణంలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున భక్తులు సతీసమేతంగా పాల్గొంటారని ఆయన తెలిపారు.

కొసగుండ్ల లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో మూల విరాట్టు

అప్రమత్తంగా ఉండాలి

బడంగ్‌పేట, మే22: మహేశ్వరం నియోజక వర్గం పరిధిలోని మీర్‌పేట,బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్లు, తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అధికారులు, సిబ్బంది వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. పూడిక తీత పనులు, నాలాల, మ్యాన్ హోల్స్‌లను క్లీన్ చేయాలని తగిన ఆదేశాలు జారీచేశారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్లు అధికారులకు, సిబ్బందికి సూచించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా చూడటానికి యాక్షన్ ప్లాన్ ఏర్పాటు చేశారు. వర్షం నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడానికి అనుసరించ వలసిన అంశాలపై చర్చించారు. అన్ని విభాగాల అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశారు. మ్యాన్ హోల్స్ పై కప్పులు లేకుంటే ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు. వర్షా కాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు. కమిషనర్లు రఘు, చంద్రశుఖర్, వాణిరెడ్డి, వెంకట్రామ్. సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు

చిక్కడపల్లి, మే 22 : చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. భక్తులు పెద్ద సం ఖ్య లో హాజరై స్వామి వారికి పూజలు చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, మే 22 : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతామని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారంలోని రాఘవేంద్రనగర్‌లో రూ.10 లక్షలతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో పనులకు నిధులు మంజూరు చేసిన కాంట్రాక్టర్ చేయకపోవడంతో జలమండలి ద్వారా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. డ్రైనేజీ పనులు పూర్తిచేసి, సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేసేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్, డివిజన్ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డి, వేముల మారయ్య, ప్రీతిరెడ్డి, రాజబాబు, పెంటయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

లీగల్‌సెల్ బలోపేతానికి కృషి

కందుకూరు, మే 22 : మండల పరిధిలోని జైత్వారం గ్రామానికి చెందిన బైరు జగన్మోహన్‌రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా నియమిస్తున్నట్లు లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ అశోక్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగల్ సెల్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేయడం పై హర్షం వ్యక్తం చేశారు. కోర్టు సమస్యలు ఉంటే తక్షణమే తనను సంప్రదించాలని కోరారు.

వ్యక్తి అదృశ్యం

కాచిగూడ : వ్యక్తి అదృశ్యమ య్యాడు. సుల్తాన్‌బజార్‌కు చెందిన రాజన్ పాశ్వాన్ బర్కత్‌పురలోని గోకుల్ దామ్ అపార్ట్‌మెంట్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. భార్యతో గొడవపడి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గుంతల మయంగా రోడ్డు.. ప్రమాదాలు

గుంతలమయంగా మారిన అగర్‌మియాగూడ, తిమ్మాపూర్ రోడ్డు

కందుకూరు, మే 22 : మండల పరిధిలోని అగర్‌మియాగూడ, తిమ్మాపూర్ రహదారి పూర్తిగా అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డు గుండా వెళ్లడానికి ప్రజలు భయపడుతున్నారు. సుమారుగా 5 కిలో మీటర్ల వరకు ఉన్న ఈ రహదారిని అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ఎన్నిసార్లు చెప్పిన రహదారిని బాగు చేయడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రహదారులకు పెద్దపీట వేసి నిధులను మంజూరు చేసి లింక్ రోడ్లతో పాటు రహదారులను సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఈ రోడ్డు గుంతలమయంగా ఏర్పడి రహదారి వెంట వెళ్లడానికి భయపడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని జంకుతున్నారు. పైగా రహదారికి ఇరువైపులా చెట్లు పెరిగి రహదారి మూసుకుపోతుంది. నిధులు మంజూరు చేసి ఈ రహదారిని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి

రహదారికి ని ధులు మం జూ రు చేసి మరమ్మతులు చేపట్టాలి. తిమ్మాపూరు వెళ్లడానికి ఈ లింక్ రోడ్డు ఎంతో అవసరం. త్వరగా వెళ్లడంతో పాటు సమ యం ఆదా అవుతుంది. గుంతల మయంగా మారడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోవాలి

-రేవంత్‌రెడ్డి, అగర్‌మియాగూడ

నిబంధనలు పాటించాలి

కాచిగూడ : ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. బుధవారం బర్కత్‌పుర చమాన్‌లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ వాడకం, ట్రిబుల్ రైడింగ్, పెండింగ్ చాలన్లపై అవగాహన కల్పించారు. పెండింగ్ చలాన్లు సకాలంలో చెల్లించాలని సూచించారు.

ఘనంగా తేనె లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

ఉప్పల్, మే 22: ఉప్పల్ బీరప్పగడ్డలోని తేనె లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం కల్పించారు. కల్యాణం సందర్భంగా స్వామివాకి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, శ్రీనివాస్, సామల నాగరాజు, మాడిషెట్టి సత్యనారాయణ,ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులు

CAUTION NOTICE

It is hereby informed to the general public that my client Sri Nalluri Ramanaidu is joint owner and possessor of the Plot No. 280, admeasuring 300 Square yards, equivalent to 250.8 Sq.mtrs. in survey No.s 193,194, 196 and 198, situated at Peddaamberpet Village, Hayatnagar Mandal, Rangareddy Dist., under Peddaamberpet Gram Panchayat, in Gram Panchayat Layout, as my client's Mother Late Smt. Nalluri Sudha Rani is the Owner of the property, after her demise intestate hence my client and another are successors of the property, with no partition has been affected. While so the above said my client had recently come to know that the another co-owner in succession intended to sell the whole property without my client's consent.

As such the General public are hereby warned not to negotiate or deal with the above said another successor in respect of the land cited above and even in spite of this Public Notice if any person or persons proceed to deal with the land, they shall be doing so at their own risk and has to face legal consequences, & My client is nowhere responsible.

Y. BHARATH, Advocate
#2-81/59/43, Dwaraka Nagar,
Chengicherla, Medipally, M.M. Dist.,
Ph: 9618214652.